క్లుప్తంగా

ఎన్నికల నియమావళి బుక్‌లెట్ అందజేత


వాసుబాబుకు బుక్‌లెట్ అందిస్తున్న శ్రీనివాస్

భీమడోలు: ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రతులను ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబుకు వైఎస్సార్ సీపీ ఉంగుటూరు నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు, భీమడోలుకు చెందిన ఆల్తి శ్రీనివాస్ బుధవారం రాత్రి ఉంగుటూరులో అందజేశారు. ఎమ్మెల్యే అభ్యర్థుల కోసం ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు ఎం మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన బుక్‌లెట్‌లను వాసుబాబుకు శ్రీనివాస్ అందజేశారు. ఈనెల 18న ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో నామినేషన్ల పర్వం నుంచి ప్రచార పర్వం వరకు పాటించాల్సిన జాగ్రత్తలను బుక్‌లెట్‌లో రూపొందించారని, వీటిని అనుసరించాలని శ్రీనివాస్ కోరారు.

డిగ్రీ కళాశాలకు రూ.1.10 లక్షల వితరణ


నగదు అందిస్తున్న నారాయణరాజు

ఉంగుటూరు: నారాయణపురం అరవిందశత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి రూ.1.10 లక్షలు వేగేశ్న సత్యనారాయణరాజు, ఆయన కుమారుడు సతీష్‌రాజులు ఒలింపిక్ అసోషియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిరెడ్డి సత్యనారాయణకు అందించారు. ఈ నగదుతో కళాశాల ప్రాంగణంలో సీసీ రహదారి నిర్మాణానికి ఉపయోగిస్తామని ఆదిరెడ్డి సత్యనారాయణ వివరించారు. దాత సత్యనారాయణరాజును ఆదిరెడ్డి అభినందించారు.

మంచినీటి చెరువులకు నీరు


సత్యనారాయణపురంలో చెరువులను పరిశీలిస్తున్న ఏలూరు డీఎల్‌పీఓ

దెందులూరు: జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి లేకుండా మంచినీటితో చెరువులను నింపుతున్నామని ఏలూరు డీఎల్‌పీఓ సూర్యచంద్రరావు అన్నారు. గురువారం దెందులూరు మండలంలో సత్యనారాయణపురంలోని మూడు చెరువుల్లో నీటిని పెడుతుండటంతో డీఎల్‌పీఓ ఆకస్మికంగా పర్యవేక్షించారు. వివరాలను గ్రామ కార్యదర్శి వి.శ్రీనివాసచౌదరిని అడిగి తెలుసుకున్నారు. ఏ గ్రామంలోనూ తాగునీటి ఎద్దడి రాకూడదని, తాగునీటి ఎద్దడి వస్తే ఆ గ్రామ కార్యదర్శి, ఈఓఆర్‌డీ సంబంధిత ఉద్యోగులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. గ్రామ కార్యదర్శి శ్రీనివాస చౌదరి మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా చెరువులకు నీరు నింపుతున్నామని వివరించారు.

శిలాఫలక ధ్వంసంపై పోలీసులకు ఫిర్యాదు


ఫిర్యాదు చేస్తున్న లాయర్ బైగాని రంగారావు

పెదవేగి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిల చేతుల మీదుగా ఏర్పాటు చేసిన శిలఫలకాన్ని ధ్వంసం చేయడం అసాంఘిక చర్య అని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ దెందులూరు కన్వీనర్ బైగాన్ రంగారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బలివే వంతెనకు సంబంధించి 2023 మార్చిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని కొందరు టీడీపీ వర్గీయులు ఈ నెల 10న తెల్లవారుజామున ధ్వంసం చేశారని ఆరోపించారు. దీనికి కారణమైన వారిని పట్టుకుని, శిక్షించాలని గురువారం రాత్రి పోలీసులకు వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ దెందులూరు కన్వీనర్ బైగాన్ రంగారావు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

ఆన్‌లైన్ మోసంపై కేసు

ఏలూరు టౌన్: ఆన్‌లైన్‌లో సొమ్ము స్వాహాపై పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారపుపేటకు చెందిన సత్యదుర్గ సాయి కిరణ్ ఇటీవల తన ఫోన్‌లో అనూష హెచ్‌ఆర్ మేనేజర్ అనే లింకు ఓపెన్ చేసి దానిలో ఆన్‌లైన్‌లో వారు ఇచ్చిన టాస్కలను పూర్తి చేశాడు. ఒక్కో టాస్క్‌కు ఒక్కొక్క రేటు నిర్ణయించి, కట్టిన డబ్బుకు రెట్టింపు డబ్బు వస్తుందని నమ్మించారు. మొదట్లో తాను కట్టిన సొమ్ముకు రెట్టింపు డబ్బులు రావడంతో ఈ ఆన్‌లైన్ మోసాన్ని గుర్తించలేకపోయారు. దఫదఫాలుగా సొమ్ములు కట్టించుకోగా సుమారు రూ.3.20 లక్షలు వారి వద్ద ఉండిపోయాయి. సొమ్ము తిరిగి ఇవ్వకుండా తాత్సారం చేయడంతో బాధితుడు త్రీటౌన్ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

సంక్షేమం, అభివృద్ధి జగన్‌కు రెండు కళ్లు



ఉంగుటూరు : గొల్లగూడెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేశారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మన గ్రామానికి మన వాసన్న కార్యక్రమం గురువారం కొత్తగూడెం, గొల్లగూడెం గ్రామాల్లో వాసుబాబు నిర్వహించారు. జగన్ సంక్షేమ పథకాల అమలుతో పేదలు ఆర్థికంగా నిలదొక్కుకున్నారని ఆయన చెప్పారు. దేశంలో మరే రాష్ట్రంలో ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. ప్రతిపక్షనేత చంద్రబాబు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. రెండోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వాసుబాబు వెంట బీసీ రాష్ట్ర నాయకుడు నౌడు వెంకటరమణ, టీటీడీ సభ్యుడు గాదిరాజు సుబ్బరాజు, పార్టీ మండల అధ్యక్షుడు మరడ మంగారావు, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, పార్టీ భీమడోలు మండల అధ్యక్షుడు రాయిపాటి సత్య శ్రీనివాసు, గొల్లగూడెం నాయకులు దాసరి సత్యనారాయణ, మలకలపల్లి నాగు, కాండ్రు రామచంద్రరావు, కొఠారి నర్సింహమూర్తి, తుందరి ఈశ్వరరావు, వేమూరి కిరణ్ పాల్గొన్నారు.

జగన్‌తోనే పథకాల అమలు

ఉంగుటూరు: జగన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు అమలవుతాయని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు తమ్ముడు చిన్నబాబు అన్నారు. గురువారం బాదంపూడి గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు మరడ మంగారావు మాట్లాడుతూ టీడీపీ నేతలు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మవద్దని ఓటర్లకు సూచించారు. జగన్‌కు అండగా నిలవాలని కోరారు. ప్రచారంలో నాయకులు పైడిముక్కల రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు తొప్పెట్ల వరలక్ష్మి, ఉప సర్పంచి దాసరి అప్పన్న, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నిడమర్రు : అదవికొలనులో ప్రచారం చేస్తున్న కన్నబాబు, పార్టీ శ్రేణులు


ఉంగుటూరు : బాదంపూడిలో ప్రచారం చేస్తున్న చిన్నబాబు, మంగారావు


గణపవరం : వృద్ధురాలి సమస్యలు వింటున్న ఎమ్మెల్యే వాసుబాబు


గణపవరం : వాసుబాబు, కారుమూరిసునీల్‌కు హారతి ఇస్తున్న మహిళలు

అదవికొలనులో ఇంటింటా ప్రచారం

నిడమర్రు: అడవికొలను సచివాలయ పరిధిలో సత్యనారాయణపురం గ్రామంలో ఎమ్మెల్యే సోదరుడు, మండల బాధ్యులు పుప్పాల కన్నబాబు ఆధ్వర్యంలో గురువారం ఫ్యాను గుర్తుకు ఓటేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పేద ప్రజల సంక్షేమానికి ఓటు ద్వారా మద్దతు తెలపాలని కోరారు. ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా ఎంపీటీసీలు ఇంటింటికీ వెళ్లి మహిళలకు బొట్టులు పెట్టే కార్యక్రమం గడప గడపలోనూ నిర్వహించారు. పార్టీ గ్రామ పరిశీలకుడు బేతు సుబ్బారాయుడు, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, జెడ్పీటీసీ కోడే కాశి, స్టేట్ యూత్ సెక్రటరీ సంకు నాగశేషు, పార్టీ గ్రామ అధ్యక్షుడు పాపో లు వెంకట సుబ్బారావు, మండల సచివాలయ కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు, ఎంపీటీసీలు ముదునూరి త్రివేణి, బొక్కా వెంకటలక్ష్మి, మర్రిపూడి రత్నకుమారి, బండిరమణ విస్సాకు, సర్పంచ్‌లు పుప్పాల మెహర్‌కుమార్, ముగ్గళ్ల యాకోబు, పాట్నూరి ఉమా, ఆర్‌బీకే మండల చైర్మన్ పోలిశెట్టి రమేష్, నీటిసంఘం అధ్యక్షుడు నిమ్మల వెంకట కృష్ణ, బుజ్జి, సొసైటీ అధ్యక్షుడు, ఎంపీటీసీ మజ్జి శ్రీను, మాజీ ఎంపీపీ కొండా సంగయ్య, నిమ్మల రమేష్ తదితరులున్నారు.

పాటెమ్మ తల్లికి సారె, బోనాల సమర్పణ


చల్లచింతలపూడిలో శ్రీపాటెమ్మ తల్లిని దర్శించుకుంటున్న భక్తులు

దెందులూరు: పెరుగ్గూడెం యలమర్తి వారి ఆడపడుచు, చల్లచింతలపూడి గ్రామ దేవత పాటెమ్మ వారి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ చైర్మన్ యలమర్తి శ్రీనివాసరావు, హేమలత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలను ప్రారంభించారు. పెరుగ్గూడెం నుంచి గ్రామ దేవత శ్రీ పాటెమ్మ తల్లి అమ్మవారికి పసుపు, కుంకుమ, 106 కలశాలతో, 106 మంది ముత్తయిదువలతో ఊరేగింపుగా మేళతాళాలతో సాంప్రదాయంబద్ధంగా ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి పుట్టింటి సారె, బోణాలను సమర్పించారు. అనంతరం భారీ అన్నదానం చేశారు. కార్యక్రమంలో పెరుగ్గూడెం గ్రామ ప్రముఖులు యలమర్తివేణు పాల్గొన్నారు.

చల్లాలమ్మ ఊరేగింపు


చల్లాలమ్మను కోనేరు పేటలో తిప్పతున్న దృశ్యం

ఉంగుటూరు: ఉంగుటూరు గ్రామ దేవత చల్లాలమ్మ ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు కోనేరుపేట, కమ్మవారి వీధుల్లో ఆలయ వంశపారంపర్య అర్చకులైన రజకులు అమ్మవారిని పెట్టుకుని ఊరేగించారు. ప్రతి ఇంటివద్దా మహిళలు కాళ్లకు నీరుపోసి చల్లాలమ్మను పూజించారు. డోలు, సన్నాయి మేళాల నడుమ ఊరేగించారు.

నేడు రాజకీయ నాయకుల సమావేశం

ఉంగుటూరు: నామినేషన్ల ప్రక్రియపై శుక్రవారం ఉదయం 11 గంటలకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటుచేసినట్టు ఆర్వో ఖాజావలి తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ఈ సమావేశానికి అన్ని పార్టీల ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

జ్యోతిరావు పూలే నేటి యువతకు ఆదర్శం

ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

గణపవరం: సమాజంలో అట్టడుగువర్గాల ప్రజల అభ్యున్నతికి దశాబ్దాల క్రితమే పోరాడిన యోధుడు జ్యోతిరావుపూలేను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గురువారం గణపవరం చినరామచంద్రపురంలో జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వాసుబాబు పూలమాలలువేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాలను హీనంగా చూసే రోజుల్లో వారి హక్కులకోసం జ్యోతిరావుపూలే చేసిన పోరాటాన్ని గుర్తుచేశారు. ఆ పోరాటాల ఫలితమే నేడు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీవర్గాలకు సమాజంలో మంచి గుర్తింపు వచ్చి, సముచిత స్థానం లభించిందని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మూర అలంకారం, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దండు రాము, పట్టణ కన్వీనర్ రొంగల శ్రీను, నాయకులు కాకర్ల శ్రీను, కొండేటి వెంకటరత్నం, శెట్టి రాజా, అడపా త్రినాథ్, నన్నేటి మోహన్, అంతర్వేది తదితరులు పాల్గొన్నారు.


గణపవరం : పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వాసుబాబు

బడుగు, బలహీనవర్గాల ఆదర్శజ్యోతి పూలే

భీమడోలు: అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావుపూలే అని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు నౌడు వెంకట రమణ అన్నారు. పూలే 198వ జయంతిని గురువారం మండలంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. గుండుగొలనులో జ్యోతిరావుపూలే విగ్రహానికి వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు, పార్టీ రాష్ట్ర నేత నౌడు వెంకట రమణ, గ్రామ ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నౌడు వెంకట రమణ మాట్లాడుతూ బహుజనుల బతుకుల్లో వెలుగులు నింపిన ఆదర్శ జ్యోతి, కుల వివక్షతను కూల్చిన పోరాట యోధుడు, సామాజిక ఉద్యమ రూపం, బడుగుల ఆశాదీపం జ్యోతిరావు పూలే అని కొనియాడారు. పూలే ఆశయ సాధనకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో అగ్ర పీఠం వేశారని తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే బడుగులకు చట్టసభల్లో 50 శాతానికి పైగా సీట్లు కేటాయించారని వివరించారు. గ్రామంలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని నెలకొల్పిన వైఎస్సార్ సీపీ నేత వగ్వాల అచ్యుతరామారావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీసీ చైతన్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పాకిన సత్యనారాయణ, వార్డు సభ్యులు గొటికల మురళీ, నల్ల శంకర్, పెద్దలు డొకల మురళి, నల్ల శ్రీను, చీర్ల విష్ణు తదితరులు పాల్గొన్నారు.


భీమడోలు : గుండుగొలనులో నివాళులర్పిస్తున్న వెంకట రమణ, సూర్యనారాయణరాజు తదితరులు

మంచి చేసి ఉంటే అన్ని పొత్తులెందుకు?

దెందులూరు: చంద్రబాబు హయాంలో ప్రజలకు మంచి చేసి ఉంటే రాజకీయ పార్టీలన్నింటితో పొత్తు కోసం ఎందుకు వెంపర్లాడుతున్నారని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రశ్నించారు. గురువారం రాత్రి దెందులూరులో మేమంతా సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ ఘన విజయం సాధించడం తథ్యమన్నారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోకల రాంబాబు, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, ఏఎంసీ డైరెక్టర్ పులిపాటి శ్యామలాదేవి, ఎంపీటీసీ తాళ్లూరి నాగరాజు, కోఆప్షన్ మెంబర్ తాళ్లూరి ఆనంద్, జిల్లా కార్యదర్శులు కట్టా ఏసుబాబు, చల్లా మేరి రాజు, సప్పా మురళీ, గోరిపర్తి శ్రీనివాస్, నిట్టా గంగరాజు పాల్గొన్నారు.


మేమంతా సిద్ధం కార్యక్రమంలో ఓట్లు అభ్యర్థిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్

ఆగడాలలంకలో తూడు, నాచుల తొలగింపు


చెట్టున్నపాడు వద్ద చానల్‌లో తూడు, నాచును తొలగిస్తున్న జేసీబీ


చెరువులకు నీరు తోడుతున్న మోటార్

భీమడోలు: ఆగడాలలంక చానల్‌లో పేరుకుపోయిన తూడు, నాచులను తొలగించే పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. జేసీబీ, కూలీలతో వాటిని తొలగిస్తున్నారు. తద్వారా నీటి ప్రవాహం కిందకు పారుతోంది. ఆయా గ్రామాల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తంచేస్తున్నారు. దట్టంగా విస్తరించిన తూడు, నాచులవల్ల గోదావరి జలాలు ఆగడాలలంక చానల్ ద్వారా కొల్లేరు గ్రామాలైన ఆగడాలలంక, చెట్టున్నపాడు, మల్లవరం గ్రామాలకు చేరడంలేదు. ప్రజలు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు ఆక్వా రైతులు చానల్‌కు ఇరువైపులా మోటార్లు బిగించి నీటిని తోడేస్తున్నా రు. మండల స్థాయి అధికారుల బృందం విస్తృతంగా పర్యటించి నీటిని అడ్డుకుంటున్న మోటార్లకు విద్యుత్ సరఫరాను కట్ చేశారు. ఫ్యూజులు తొలగించారు. చెట్టున్నపాడు వద్ద కాలువలో తూడు, నాచులను పంచాయతీ కార్యదర్శి కె.వెంకట్రావు ఆధ్వ ర్యంలో జేసీబీ సాయంతో తొలగిస్తున్నారు. రెండు రోజుల్లో ఆగడాలలంక, చెట్టున్నపాడు, మల్లవరం చెరువులు నిండుతాయని అధికారులు చెబుతున్నారు.

జగన్‌కే కొల్లేరు ప్రజల మద్దతు

ఏలూరు రూరల్ : కొల్లేరు ప్రజలు సంపూర్ణ మద్దతు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే ఉందని ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు అన్నారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు గురువారం ఏలూరు రూరల్ మండలం కొక్కిరాయిలంకలో నేను సిద్ధం, మా ఊరు సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కొల్లేరు ప్రజలు సంక్షేమ పథకాలు పొందలేకపోయారని చెప్పారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో కొల్లేరులోని ప్రతి కుటుంబం రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకూ లబ్ధి పొందినట్టు చెప్పారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కృషితో లంక 15 గ్రామాల్లో సుమారు కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయినేజీ, ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం, పైప్‌లైన్ వేశారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కొఠారు అబ్బయ్యచౌదరినే గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. రాష్ట్ర వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ లంకగ్రామాలు వైఎస్సార్ సీపీకి పెట్టని కోట అన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తేరా ఆనంద్ మాట్లాడుతూ కొల్లేరు ప్రజలు, నాయకులు సంయుక్తంగా పని చేసి వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలన మరోసారి తీసుకురావాలని కోరారు. ఇంటింటికీ తిరిగి ప్రజలకు కరపత్రాలు అందించి, సంక్షేమ పథకాలు, పాలనను వివరించారు. సర్పంచ్ తోకల అమల, గ్రాబాధ్యక్షుడు కుర్మా ప్రకాష్, ప్రత్తికోళ్లలంక, మాదేపల్లి సర్పంచ్‌లు ఘంటసాల మహాలక్ష్మీరాజు, కొరపాటి శ్రీరామ్ ప్రభుదేవ్, గుడివాకలంక నాయకులు బలే బలరామయ్య పాల్గొన్నారు.


కొక్కిరాయిలంకలో ప్రచారం చేస్తున్న నాయకులు

త్యాగానికి ప్రతీక రంజాన్

భీమడోలు: క్రమశిక్షణ, దాతృత్వం, దైవ చింతనకు ప్రతీకగా నిలిచే పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు మండల వ్యాప్తంగా గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నెల రోజుల ఉపవాస దీక్షల తదుపరి బుధవారం రాత్రి నెలవంక కనిపించడంతో గురువారం ఆనందోత్సాహాల నడుమ పండుగ చేసుకున్నారు. భీమడోలు, పూళ్ల, గుండుగొలను, పోలసానిపల్లి, అంబర్‌పేట, పాతూరు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భీమడోలు సంతమార్కెట్ వద్ద నుంచి వివిధ గ్రామాల ముస్లింలు పీర్ల చెరువు ఈద్గా ప్రాంగణం వరకు ఊరేగింపు నిర్వహించారు. మసీద్ ఇమామ్ దిల్షాద్ నేతృత్వంలో సామూహిక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈదు ముబారక్ తెలుపుకున్నారు. కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ హసేనా, పెద్దలు సిద్దిఖ్, రసూల్, షరీఫ్, జానీ, మన్సూర్, గాలిబ్ పాల్గొన్నారు.


దెందులూరు: గౌడవీధి మసీదులో నమాజ్ చేస్తున్న ముస్లింలు

పెదవేగి: మహ్మద్ ప్రవక్త చూపిన బాటలో అందరూ పయనించి మానవ జాతికి శాంతి సందేశాన్ని అందించాలని మత గురువు సుబాని అన్నారు. గురువారం పెదవేగి మండలంలోని అన్ని గ్రామాల్లో ముస్లింలు రంజాన్ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. దిబ్బగూడెం ప్రధానా కూడలిలో ఉన్న మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.


భీమడోలు : పీర్ల చెరువు వద్ద ప్రార్థన


పెదవేగి: దిబ్బగూడెం మసీదులో..

దెందులూరులో..

దెందులూరు: అల్లా బోధనలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని స్థానిక మసీదు ఇమామ్ షేక్ సర్దామ్ అన్నారు. గురువారం మండలంలో దెందులూరు, మేధినరావుపాలెం, జోగన్నపాలెం, కొవ్వలి, సీతంపేట, గోపన్నపాలెం, గంగన్నగూడెం, నాగులదేవునిపాడు, గ్రామాల్లోని మసీదుల్లో ముస్లింలు ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించారు.